పత్రికా ప్రకటన - 1

## రాష్ట్రపతికి ఘనస్వాగతం.

తిరుపతి, డిసెంబరు, 27 ః పపంచ తెలుగు మహాసభలను ప్రారంభించేందుకు భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఒకరోజు పర్యటన నిమిత్తం గురువారం ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి విమానాశ్రయంలోఘనస్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్.నరసింహన్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్కుమార్రెడ్డి, కేంద్ర మంత్రులు శ్రీ కోట్ల సూర్యప్రకాష్రెడ్డి, శ్రీమతి కిల్లి కృపారాణి, రాష్ట్ర మంత్రి శ్రీ పితాని సత్యనారాయణ, రాయలసీమ ఐ.జి. శ్రీ గోవింద్సింగ్, తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ శ్రీ సాల్మన్ ఆరోగ్యరాజ్, తిరుపతి అర్బన్ ఎస్.పి. శ్రీ రాజశేఖర్బాబు తదితరులు పుష్పగుచ్చాలు ఘనంగా స్వాగతం పలికారు . విమానాశ్రయం నుండి రాష్ట్రపతి నేరుగా ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించబడుచున్న శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయంనకు బయలుదేరి వెళ్లారు.

---

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

పత్రికా ప్రకటన - 2

తిరుపతి, డిసెంబరు 27, 2012

నిత్య కళ్యాణ చక్రవర్తి, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలు దాదాపు 20 వేల మందికి పైగా హాజరైన కవులు, కళాకారులు, రచయితలు, యువతీ యువకుల నడుమ అట్టహాసంగా ప్రారంభమైనవి. ప్రపంచ తెలుగు మహాసభల వేదికను తెలుగు భాష విశిష్ఠతను తెలిపే ఓరుగల్లు రామప్ప శిల్పాలు ఒకవైపు, లేపాక్షి బసవన్న మరోవైపు, ఆ వెనుకనే దేవదేవుడు కొలువైన ఏడుకొండలు, మధ్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ అధికార చిహ్నం, శుభ సంకేతమైన పూర్ణకుంభ కలశం, సరస్వతి మస్తకం అయినటువంటి పుస్తకం చిత్రాలతో అందంగా ఏర్పాటు చేసారు. కూచిపూడి సిద్ధేంద్రయోగి నిలువెత్తు విగ్రహాన్ని, తెలుగుదనం మూర్తీభవించిన తెలుగుతల్లి విగ్రహం ఏర్పాటుపై ఆహుతులు ఎంతగానో సంతోషించారు. క్రిందనే తెలుగు వర్ణమాలను అత్యంత ఆకర్షణీయంగా ఏర్పాటు చేసారు.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

# ప్రపంచ తెలుగు మహాసభల రాష్ట్రపతి ప్రారంభ ఉపన్యాసం

పత్రికా ప్రకటన - 3

తిరుపతి, డిసెంబరు 27 : తెలుగు భాషకు ఒక కొత్త ప్రమాణం, ఒరవడి తీర్చిదిద్దే సదవకాశం నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొంటున్న ప్రముఖులు, కవులు, రచయితలు, మేధావులు, కళాకారులకు లభించిందని భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ అన్నారు.

నాల్గవ ప్రపంచ మహాసభలను స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రాంగణంలోని ప్రధాన వేదికపై గురువారం ఉదయం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభలో వ్యక్తమైన ఆలోచనలు, ఆచరణాంశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి అవి కార్యరూపం దాల్చేవిధంగా కృషిచేయగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. ఈ మహాసభలు 37 ఏళ్ళ సుదీర్ఘ విరామం తరువాత ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయని తెలిసింది. ఇలాంటివి తరచూ నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని రాష్ట్రపతి సూచించారు.

తెలుగుభాష, సాహిత్యం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న సమగ్రయత్నమే ఈ మహాసభలని తెలిసి సంతోషిస్తున్నాను. మహాసభల్లో పుస్తక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సుల నిర్వహణ, ప్రత్యేక సంచికల ప్రచురణల వంటి కార్యక్రమాలు భాగమని తెలిసింది. భారతదేశంలో అతి ప్రాచీన భాషల్లోతెలుగు ఒకటి. తెలుగు అనే పదం బహుశా త్రిలింగ లేదా త్రిలింగదేశం అంటే మూడు లింగాలు వెలసిన దేశం నుంచి ఉద్భవించి ఉండవచ్చు. పురాణాల ఆధారంగా పరమశివుడు మూడు పర్వతాలు-కాళేశ్వరం, శ్రీశైలం, భీమేశ్వరం పై వెలిశాయని, ఇవి తెలుగువారి ప్రాంతంలో ఉన్నాయన్నారు.

క్రీ.పూ.1500-1000 సంవత్సరాల మధ్య ద్రవిడ భాషల నుంచి తెలుగు విడిపోయిందని భాషావేత్తలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో లభ్యమైన క్రీ.పూ.400 నాటి శాసనాల్లో తెలుగు పదాలున్నాయి. ఇంత సుదీర్ఘ చరిత్ర ఉన్నప్పటికీ తెలుగు భాష కాలగర్భంలో కలిసిపోకుండా తన మూలాలను పరిరక్షించుకోవటమేకాక ఒక నూతన భాషగా అవతరించింది.

తెలుగు భాషలోని ప్రాచీన గ్రంథాలు మత విషయాలను చక్కగా తెలియజెప్పాయి. క్రీ.శ.11-14 శతాబ్దాల మధ్య కవిత్రయం నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన ఆంధ్రమహాభారతాన్ని విరచించారు. బహుశా ఈ ప్రబంధం ద్వారానే తెలుగు సాహిత్యం తీరుతెన్నులకు మార్గ నిర్దేశం జరిగి ఉండవచ్చు. 13వ శతాబ్ధంలో గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం తెలుగు బాషలో రామాయణ ఇతివృత్తానికి నాంది. ఈ మహాకావ్యం ఇప్పుడు తెలుగు సంస్కృతిలో అంతర్లీనమయింది.

తెలుగు భాషలో గొప్ప సాహిత్యం, వ్యాకరణం ఇమిడి ఉందని, పద్య ప్రబంధాలు, పద్యం, గద్యం అందంగా మేళవించిన చెంపూ కావ్యాలు, పామరులకు సహితం సులభగ్రాహ్యామైన ద్విపదలు, వంద పద్యాలున్న దాశరథీ శతకం, వేమన శతకం లాంటివి వచ్చాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. భాషా వ్యాకరణంలో సమగ్ర పరిశోధన చేసిన పరవస్తు చిన్నయసూరి 19వ శతాబ్దంలో బాల వ్యాకరణం రచించారని, అందుకు ఆయనకు తెలుగు భాష ఋణపడి ఉందని చెప్పారు.

16-17 శతాబ్దాలను తెలుగు సాహిత్యంలో స్వర్ణయుగంగా పేర్కొనవచ్చు. మొట్టమొదటి అసలైన పద్యరచన కళాపూర్ణోదయం పింగళి సూరన తెలుగులో కూర్చారు. శ్రీకృష్ణదేవరాయుని ఆముక్త మాల్యద గొప్ప పద్యరచన, అది పెద్దన మను చరిత్రతోపాటు మహాకావ్యంగా ప్రసిద్ధి పొందింది. ఆధునిక తెలుగు సాహిత్యం 19వ శతాబ్దంలో ప్రారంభమైంది. గురజాడ వెంకట అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం, ఉన్నవ లక్ష్మీనారాయణ రచించిన మాలపల్లి సమాజాన్ని ఎంతో ప్రభావితంచేసాయి.

స్వాతంత్రం అనంతరం కూడా తెలుగునాట సాహిత్య ఉద్యమం అదే ఒరవడితో కొనసాగింది. అనేకమంది లబ్ధప్రతిష్ఠులైన కవులు, రచయితలు సుసంపన్నంగా తెలుగుభాష పరిణామం చెందడానికి ఇతోధికంగా కృషిచేసారు. సుప్రసిద్ధ సాహితీవేత్త, శతగ్రంధ రచయిత శ్రీ విశ్వనాధ సత్యనారాయణ తమ రామాయణ కల్పవృక్ష గ్రంధానికి 1970లో జ్ఞాన్‌పీఠ్ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే 1988లో తన విశ్వంభర గ్రంధానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

దేశంలో తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ ఈ నాలుగు భాషలు ప్రాచీన భాషలుగా వర్గీకరించబడ్డాయి. భారత ప్రభుత్వం 2004లో కఠినమైన పలు పరీక్షల అనంతరం ప్రాచీన భాషల వర్గీకరణను ప్రకటించింది. దీనికి పలు ప్రమాణాలను అధిగమించాల్సి వుంది. 1500 నుండి 2000 సంవత్సరాల గ్రంధచరిత్ర ఉండి, ప్రాచీన రచన సాహిత్యంగా పరిగణించబడి తరాల తరబడి ప్రజల వాడుకలో వుండి, సహజమైన సాహిత్య సంప్రదాయం కలిగివుండి, మరే ఇతర భాషల నుండి ఎటువంటి ఆదాన ప్రధానాలు లేకుండా వున్న భాషను ప్రాచీన భాషగా పరిగణించడం జరుగుతుంది. తెలుగు భాష సుసంపన్నమైన సాంస్కృతిక పరంపరను కలిగి వుండటంతో 2008లో దానిని ప్రాచీన భాషగా ప్రకటించడం జరిగింది.

ఈనాడు తెలుగు ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా పుదుచ్చేరి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో వాడుక భాషగా ఉంది. ఇది సముద్రాలను కూడా దాటుకుని మరీ వ్యాపించింది. తెలుగు భాష మాట్లాడే ప్రవాస భారతీయులు ఈనాడు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, కెనడా, మలేషియా, సింగపూర్ , మారిషియస్, సౌత్ ఆఫ్రికా వంటి ప్రాంతాలలో గణనీయమైన సంఖ్యలో ఉన్నారు.

తెలుగు భాష, తెలుగు నాగరికతల ప్రాచీనత మరింతగా పునర్జీవింపజేయవలసి ఉంది. తెలుగు ప్రాచీన భాషగా ప్రకటించుకున్న నేపథ్యంలో మనం తీసుకునే బాధ్యతను బట్టే, ఒక భాషగా అది ఆరోగ్యవంతంగా వృద్ధి చెందడానికి, విస్తరించడానికి దానిలోని గత వైభవం ఫలితాలను, జ్ఞానాన్ని, ఆలోచనలను మనం వినియోగించుకోవడానికి సావకాశం లభిస్తుంది.

వర్తమాన యువతరానికి తెలుగు భాష, సాహిత్యాల పట్ల బలమైన అవగాహన కలిగించడానికి పటిష్ఠమైన ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం వుంది. తెలుగు భాషా చరిత్రపై ఇప్పటివరకు చేపట్టినటువంటి పరిశోధనలన్నింటినీ పటిష్ఠంగా భద్రపరచడమే కాకుండా, నూతన పరిశోధనాంశాలపై దృష్టిని సారించాల్సి ఉంది. పౌరపాలనలో విద్యారంగంలో తెలుగు భాష వాడకాన్ని ప్రాచుర్యపరచాల్సి ఉంది.

భాష అంటే భావవ్యక్తీకరణ మాత్రమేకాదు. మన భాష, సాహిత్యం మనకు తరగని ఆస్తి. అవి మన సమాజాన్ని నిర్వచించి మూలాలను ప్రతిబింబిస్తాయి. సాహిత్యాభివృద్ధి ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యమని అనుకోరాదు. అందరూ భాగస్వాములై భారతీయ భాషల పరిరక్షణకు, అభివృద్ధికి నడుముకట్టాలి. భారతీయ భాషలలో ప్రతిభకు, సృజానాత్మకతకు లోటులేదు. ఆంగ్ల భాషలో భారతీయుల రచనలు ప్రపంచ విఖ్యాతి పొందాయి. భారతీయ భాషలకు మనం ఇతోదిక ప్రోత్సాహం కల్పించి తగు వేదికలను సృష్టించాలి. అప్పుడు భారతీయ సాహిత్యం ప్రపంచ వ్యాప్తం చెందుతుంది.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

పత్రికా ప్రకటన                                        తిరుపతి, డిశంబరు 27

అలరించిన జానపదాలు - గుండె ఝుల్లుమనిపించిన తప్పెటగుళ్లు

ప్రపంచ తెలుగు మహాసభలలో తొలిరోజున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన జానపదాలు ఆహుతులను కట్టిపడేశాయి. శ్రీవేంకటేశ్వర ప్రాంగణం లో గురువారం నిర్వహించిన జానపద కళలు, రంగస్థల కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తిరుపతి సంగీత కళాశాల అధ్యాపకులు సింహాచల శాస్త్రి భాగవతార్ రామాయణంలోని బాలకాండలో విశ్వామిత్ర హరికథను గానం ఆకట్టుకోగా కడప నుండి వచ్చిన ఏసన్న బృందం చేసిన చెక్కభజన, కర్నూలు జిల్లా లక్ష్మన్న బృందం ప్రదర్శించిన గురవయ్యలు కార్యక్రమం ప్రే క్షకుల కరతాళ ధ్వనులందుకున్నాయి. శ్రీకాకుళర జిల్లా నరసన్నపేటకు చెందిన చెంచుభాగవతం, డప్పుశీను బృందం ప్రదర్శించిన జానపద నృత్యం అలరించాయి. కార్యక్రమానికి ఆలిండియా రేడియో వ్యాఖ్యాతలైన గౌరీశంకర్, పార్వతీశంకర్‌ల వ్యాఖ్యానం శోభను చేకూర్చింది.

## విజయనగరం తప్పెటగుళ్లుకు మంత్రి ఆహ్వానం ః

జానపద కళా వేదిక వద్ద శ్రీకాకుళం, విజయనగరం సంయుక్తంగా ప్రదర్శించిన తప్పెటగుళ్లు నృత్యానికి రాష్ట్ర గనుల శాఖామంత్రి గల్లా అరుణ కుమారి ముగ్ధురాలయ్యారు. గుండె ఝుల్లుమనిపించే తప్పెటగుళ్లు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలను వీక్షించిన మంత్రి జనవరి 13వ తేదీన వారి స్వగ్రామమైన దిగువమాగం గ్రామంలో ఈ ప్రదర్శనలివ్వాలని బృందాన్ని ఆహ్వానించారు. చిన్నతల్లి, సత్తెయ్య ప్రదర్శించిన తీరుకు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. వారి కరతాళ ధ్వనులతో లయ కలిపారు. ఈ వేదిక వద్ద ప్రేక్షకులు కిటకిటలాడటం విశేషం .

రంగస్థల కళావేదిక వద్ద కె.సుబ్బారావు బృందం ప్రదర్శించిన మేఘనాథుడు పౌరాణిక నాటకం కళాప్రియులను ఓలలాడించింది.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

**ఉపవేదిక కూచిపూడి నృత్యం : (మొదటి విడత సమయం 2 గం.నుండి 5.00 వరకు)**

తిరుపతి, డిశంబరు 27 : నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో భాగంగా గురు వారం మొదటిరోజు శ్రీ వెంకటేశ్వర సాంస్కృతిక కళా ప్రాంగణం లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు హైందవ సంస్కృతిని ప్రతిబింబింప చేసాయి . ముందుగా టి టి డి దేవస్థానం నాగస్వర బృందం ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం విజయవాడకు చెందిన శ్రీమతి సౌమ్య బృందం ప్రదర్శించిన తెలుగు భాషపై నృత్యరూపకం , విజయవాడ కనకదుర్గమ్మ మహిషాసురమర్దిని , అన్నమాచార్య కీర్తన, థిల్లానా నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి . నైజీరియాకు చెందిన కుమారి నేమాని సాయి గార్గి చేసిన భామాకలాప నృత్య ప్రదర్శన, అలాగే శ్రీ వెంకటేశ్వర సంగీతనృత్య కళాశాలకు చెందిన ఉషారాణి బృందం ప్రదర్శించిన తేనె కన్న మధురం తెలుగు అధరం మధురం రాగమాలిక తరంగం, గోవిందాగోవిందగీతం బృందావన సావనరాగంలో ప్రేక్షకులను అలరించాయి . ఈ కార్యక్రమాలను శ్రీ శివరామకృష్ణ, తులసి, రేష్మా, అనూష, ప్రత్యూష' పూజ్యశ్రీ,దుర్గా, ఆర్తి, సాయిహర్షిణి, భవిత, భానుజ ప్రదర్శించారు. అనంతరం విశాఖపట్టణంనకు శ్రీ విక్షంగౌడ్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య భంగిమలు సభికులను మంత్రముగ్దులను చేసాయి . వందలాదిమంది కరతాళ ధ్వనులతో కార్యక్రమాలు మార్మోగిపోయాయి . ఈ కార్యక్రమాలకు దేవరపల్లి ఉమ, ఆశా శ్రీలత వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా, చిత్తూరు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు బి .నరసింహరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు .

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

వై ఫకృద్దీన్, ప్రచార సహాయకులు, అనంతపురం .

తిరుపతి ః డిశంబరు 27 ః నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా గురువారం మధ్యాహ్నం స్థానిక శ్రీ వెంకటేశ్వర పశువిశ్వవిద్యాలయ ప్రాంగణంలో చరిత్ర, లలితకళలు, మానవీయ శాస్త్రాలపై ఆచార్య వి .వెంకటరమణారెడ్డి అధ్యక్షతన చర్చా ప్రసంగాలు జరిగాయి .ఇందులో ఆంధ్రదేశం - బౌద్ధమత విశేషాలు, కాకతీయ కళావైభవం , ఆంధ్రదేశ శిలాచిత్రలేఖనం, శాతవాహన చరిత్ర, పంచారామాలు, వీరశిలాశాసనాలు, రాయలసీమ పూర్వచారిత్రక యుగ విశేషాలు, ఆంధ్రదేశం, పూర్వచరిత్ర యుగ విశేషాలు తదితర అంశాలపై అసక్తికరంగా చర్చా ప్రసంగాలు జరిగాయి . తెలుగు దేశంలో జైనమతాన్ని తొలుత 24 మంది ప్రభోదించగా అందులో ప్రథముడు వృషభనాథుడని, వక్త డా. జవహర్ తెలిపారు. వీరు జైనమతాన్ని గురించి ప్రసంగిస్తూ జైనమతంలో ప్రవర్తనకు ప్రాధాన్యత ఇస్తారని సత్ప్రవర్తన కలవారే దేవుళ్లుగా పూజి ంపబడతారని, మానవులను మహత్ములుగా భోదిస్తూ అహింసా సిద్ధాంతాలను పాటించడమే జైనమత ముఖ్యోద్దేశమని తెలిపారు. ఆరవ శతాబ్దంలో ఆంధ్రదేశంలో మహావీరుడే స్వయంగా జైనమతాన్ని ఆవిష్కరించారని ఇతను గౌతమబుద్ధునికి సమకాలికుడని తెలిపారు . పంచారామాలు గురించి వక్త డా .కృష్ణకుమారి ప్రసంగిస్తూ11వ శతాబ్ది చరిత్రగల పంచారామాలైన 5 శివ క్షేత్రాలు ప్రసిద్ధిగాంచిదని అవి అమరావతి, భీమవరం, సోమేశ్వరం ,దాక్షారామం, క్షీరారామం, కృష్ణానది తీర ప్రాంతంలో కలవని తెలిపారు. చిత్తూరు జిల్లాలో గల గుడిమల్లం పరుశరామేశ్వరాలయం కూడా క్రీ.పూనాటిదని , ప్రసిద్ధ శైవక్షేత్రమని తెలిపారు. దాక్షారామంలో అత్యంత ప్రాచీన శిలాశాసనాలు వున్నాయని ఇది రాజకీయ సాంస్కృతిక ఆర్థిక విశిష్టతలను తెలియజేస్తుందన్నారు .వాస్తు శైలి నిర్మాణం, విగ్రహా ప్రతిష్ఠ, ప్రత్యేకతను సంతరించుకొని మద్యయుగంలో పంచారామాలు ఎంతో ప్రాచుర్యాన్నిపొందిదని తెలిపారు . ఆంధ్రరాజ కవుల గురించి వక్త శ్రీమతి రాజేశ్వరి ప్రసంగిస్తూ రాజులు కవులను, కళాకారులను ఆదరించినప్పుడే రాజ్యం సుభిక్షంగా వుంటుందని తెలిపారు. ఆంధ్ర సాహిత్యానికి పట్టాభిషేకం చేసిన శ్రీకృష్ణదేవరాయలు చక్రవర్తే కాక ఆముక్తమాల్యదను రచించి కవిగా కూడ ప్రసిద్ధిగాంచారని తెలిపారు. శ్రీశైల శిల్పకళా వైభవాన్ని శ్రీ జి .వెంకటరామయ్య వర్ణించిన తీరు చెప్పుకోదగ్గది. అనంతరం శాతవాహనుల పతనం తరువాత ఆంధ్రదేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై , ఆంధ్రదేశ శిలాచిత్రలేఖనంపై వక్త చంద్రమౌళి ప్రసంగించారు. ఈ చర్చా వేదిక తెలుగుజాతి వైభవాన్ని చాటిచెప్పేలా వుందని పలువురు

ప్రశంసించారు . ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఆచార్య పి . అప్పారావు, ముఖ్య అతిథిగా యస్ వి యూనివర్సిటీ ఉప కులపతి తదితరులు హాజరయ్యారు.

ఐ ఆర్ లీలావతి, డివి పిఆర్ఓ, చిత్తూరు.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి  విడుదల చేయడమైనది.)

పత్రికా ప్రకటన

తిరుపతి ః డిశంబరు 27 ః మూడు వేల శతాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు ఘనచరిత్ర, కళలపై 4వ ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన వేదిక కుడివైపున ఏర్పాటు చేసిన ప్రాచీన చరిత్రశాలలు, లేపాక్షి హస్తకళా ప్రదర్శనలు వీక్షించిన వారిని అబ్బురపరుస్తూ ఆకట్టుకుంటున్నాయి. గురువారం స్థానిక శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన 4వ ప్రపంచ తెలుగు మహాసభలను రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. మహాసభల నేపథ్యంలో అలనాటి తెలుగు ఘనచరిత్ర, హస్తకళల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా 16 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేసారు.

ఇందులో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారి తరతరాల తెలుగుజాతి మ్యూజియంనందు మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 1975లో ప్రముఖ చిత్రకారులు వేసిన తైలవర్గ నమూనా చిత్రప్రదర్శన పలువురిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళాభివృద్ధి సంస్థచే లేపాక్షి హస్తకళలు, ఆనాటి తెలుగు కళావైభవాన్ని స్ఫురణకు తెస్తోంది. రాష్ట్రప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంధాలయం, పరిశోధనాలయంలో ఏర్పాటు చేసిన తాళపత్ర గ్రంధాలు అందులోని తెలుగు లిపి సందర్శించిన వారిని ఆశ్చర్యపరుస్తోంది. ఆప్కో చేనేతలు, శిల్పారామం శిల్పాలు, బొమ్మలు, చేనేత, వడ్రంగుల నైపుణ్యాన్ని తెలుపుతున్నాయి. వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ రైతులకు విజ్ఞానాన్ని అందించేలా ఉంది. సినిమా రంగం విశేషాలతో సంజయ్ కిషోర్ సేకరించిన అలనాటి మేటి నటులు, దర్శక, నిర్మాతల ఛాయాచిత్ర ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంటోంది. హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ సౌజన్యంతో ఏర్పరచిన చిత్ర శిల్పకళా ప్రదర్శన, చిత్రలేఖనం, చిత్తూరు జిల్లా కలంకారి చిత్రకళలు ఆకర్షిస్తున్నాయి. తెలుగు జాతి సాంస్కృతిక ఉజ్జీవనానికి కొలమానాలైన ప్రాచీన నాణాల ప్రదర్శన చూపరులను ఆనందాశ్చర్యాలకు గురిచేస్తోంది. శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వారి తెలుగు జాతీయ ప్రముఖుల చిత్రాలు, జీవిత విశేషాలు, దేశభక్తిని, మాతృభాషపై మమకారాన్ని పెంచేలా వున్నాయి. ఆచార్య మాదేటి రాజాజీ 75వ జయంతి ఉత్సవాలు నాటి జాతరలను గుర్తుకు తెస్తున్నాయి.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

సిహెచ్.పురుషోత్తం, ఎ.పి.ఆర్.ఓ./ఎం.ఎం.

పత్రికా ప్రకటన

నేటి యువతకు దోహదపడేవే ఉప-చర్చా వేదికలు - మంత్రి డాక్టర్ ఎస్.శైలజానాథ్

తిరుపతి : డిశంబరు 27 : ప్రాధమిక స్థాయి నుండి తెలుగు మాతృభాష బోధనలు చేయాలని రాష్ట్ర ప్రాధమిక విద్య, సర్వశిక్షా అభియాన్ శాఖామంత్రి డాక్టర్ ఎస్.శైలజానాథ్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ తెలుగు మహాసభలు పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర ప్రాంగణంలో ప్రగతిరంగ చర్చా వేదికను మంత్రి శైలజానాథ్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభలలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఉప-చర్చా వేదికలు నేటి విద్యార్థులకు సోపానాలన్నారు. మారుతున్న విద్యావ్యవస్థ బోధనల గురించి తెలియజేసే చర్చావేదికలలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వక్త, డాక్టర్ విశ్వనాదప్ప పాఠ్యప్రణాళిక బోధన భాషలపై మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని వారే సంపాదించుకునేలా విద్యాబోధనలు చేయాలన్నారు. ప్రధమస్థానాన్ని చేరాలనుకునే తపనకు అనుగుణంగా విద్యాబోధన చేయాలన్నారు. విద్యలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, తార్కిక పద్దతిలో గణితబోధన చేయాలన్నారు. డాక్టర్ హరినాథ్ భాషావ్యాప్తి గ్రంధాలయాలు అనే అంశంపై ప్రసంగిస్తూ విద్య సార్వత్రిక హక్కు అన్నారు. భాషపై మమకారం అభిరుచి కలిగించేవే గ్రంధాలయాలని అన్నారు. భాషావ్యాప్తిలో తెలుగు అధ్యాపకులు, గ్రంధాలయాలు ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు. పరిశోధనల ద్వారా నైపుణ్యం, సభల ద్వారా శ్రవణ నైపుణ్యం కలుగుతుందన్నారు. పిల్లలకు పుస్తకాలు చదవడంపై పెద్దలు ప్రేరేపించాలన్నారు. డాక్టర్ రావి రంగారావు తెలుగు పరిశోధన అధ్యయనాలపై ప్రసంగిస్తూ విశ్వ విద్యాలయాలలో విద్యార్థులు సమర్పించే తెలుగు నివేదికలకు అనుమతించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. తమిళంలో పరిశోధనలు చేస్తుంటే తెలుగులో పరిశోధనలు ఎందుకు జరగడం లేదన్నారు. పూర్వ పరిశోధన సమీక్షను ప్రతి విశ్వ విద్యాలయంలో అమలు చేయాలన్నారు. పరిశోధన పద్దతి, విశ్లేషణ వంటి అంశాల గురించి వివరించారు. వై.రాఘవరెడ్డి పాఠశాల విద్య ఈ-గవర్నెన్స్, డాక్టర్ రమాదేవి బోదన భాష తెలుగు అమలు, డాక్టర్ సరోజిని విలువ ఆధారిత విద్య పాఠ్యపుస్తకం, డాక్టర్ శ్రీలక్ష్మి విద్య ప్రణాళిక తెలుగు సంస్కృతి అంశాలపై ప్రసంగించారు. చర్చావేదికకు శ్రీ ఎ.సత్యనారాయణరెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించారు.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

బి.సాయిబాబా, ఎ.పి.ఆర్.ఓ./ఎం.ఎం.

తిరుపతి, డిశంబరు 27 ః ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా తెలుగుజాతి సంస్కృతిని ప్రపంచం నలుమూలలకు విస్తరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల శాఖ పథాక సంచాలకులు శ్రీనివాసులు పేర్కొన్నారు . నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా గురువారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మొదటి ఉపకళావేదికలో వివిధ సంగీత,గాత్ర కచేరిలు నిర్వహించారు . ఈ సందర్భంగా పథాక సంచాలకులు మాట్లాడుతూ గత 37 సంవత్సరాల క్రితం ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించడం జరిగిందన్నారు .వేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత తెలుగు మహాసభలను నిర్వహించుకోవడం తెలుగువారందరికి శుభపరిణామనన్నారు . తెలుగుభాష అభివృద్ధికి తెలుగువారైన ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు . ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన కొమాండూరి శేషాద్రి బృందం వారిచే గాత్ర సంగీతం, తిరుపతి పద్మావతి విద్యార్థినులచే సంగీత కార్యక్రమాలు మరియు శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం వారిచే సంగీతగోష్టి, ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు సి హెచ్ రామచంద్రమూర్తి మరియు విద్యార్థులు, హైదరాబాదు బృందం వారిచే గాత్రకచేరి, తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు సంగీత విద్యాంసులు జి .మధుసూదనరావు, నాగేశ్వరనాయుడు, రఘునాథ్ వారిచే నిర్వహించిన సంగీత కచేరి కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమాలను దేవదాయశాఖ కమీషనరు బలరామయ్యి పర్యవేక్షించారు .

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

.ప్రభాకర్ ప్రచార సహాయకులు, రాజంపేట

తిరుపతి, డిశంబరు 27ః విదేశాలలోని, పొరుగు రాష్ట్రాలలోని తెలుగువారు తెలుగుభాషాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాసుల సహకారంతో పటిష్టమైన ప్రతిపాదనలతో ముందుకు సాగాలని వక్తలు అభిప్రాయపడ్డారు . నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రారంభంరోజున విదేశాల్లోని తెలుగువారు - విద్యాసమస్యలు అన్న అంశంపై ఉప వేదికపై జరిగిన చర్చలో పలువురు ప్రవాసాంధ్రులు తాము భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు . ఆచార్య డి .మునిరత్నం నాయుడు సమన్వయకర్తగా జరిగిన ఈ చర్చలో వక్తల అభిప్రాయాలు వాటి మాటల్లో .....

**దీనబాబు . . కొండుభట్ల - అమెరికా ః** 46 సంవత్సరముల దీనబాబు సిలికాన్ ఆంధ్రాకు అధ్యక్షుడుగా వ్యవహరిస్తూ ప్రస్తుత ఉపవేదికలో కూడా జరిగిన చర్చకు అధ్యక్షత వహించి ఈతరం పిల్లలకు తెలుగును నేర్పేందుకు ప్రతిపాదనలు తయారుచేయాలన్నారు. సిలికాన్ ఆంధ్రద్వారా కూడా తెలుగుభాషాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు .

**ఛమర్తి రాజు - అమెరికా ః** చిత్తూరు జిల్లా వడమాలు పేటకు చెందిన రాజు దాదాపు 20 సంవత్సరాలుగా అమెరికాలో వుంటూ అమెరికాలోని 27 రాష్ట్రాలలోనూ , లండన్, కువైట్, -ఉక్రైన్ తదితర దేశాలలో తెలుగుభాషవ్యాప్తికి కృషి చెస్తున్నట్లు తెలిపారు . మనబడి, సిలికాన్ ఆంధ్రలద్వారా 12 సంవత్సరాలుగా తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకనుగుణంగా తెలుగుభాషా విస్తృతిని పెంచుతున్నట్లు చర్చలో భాగంగా తెలిపారు .ఏ జాతి మనుగడైన భాషపై ఆధారపడి వుంటుందని, మాతృభాషను కాపాడుకోవాల్సిన భాద్యత అందరిపై వుందన్నారు . కాల్నిఫోరియాలో 157 మంది విద్యార్థుల ప్రారంభించిన మనబడి ప్రస్తుతం 2,060 మంది విద్యార్థులకు చేరుకుందని , భాషాభిమానం కలిగిన 4 వందల మంది వాలంటీర్లు , ఉపాధ్యాయులు ఈమనబడిలోపనిచేస్తున్నారని నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .మనబడి పట్ల 85 శాతం తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు .

**డా. అచ్చయ్యా కుమార్ - మలేషియాః** మలేషియా తెలుగు సంఘం ప్రధాన అధ్యక్షులైన డా .అచ్చయ్యాకుమార్ మాట్లాడుతూ మలేషియాలో భారత దేశం నుండి వలసవెళ్లిన తెలుగువారు వున్నారని , తమ ముత్తాతలు కూడా అనకాపల్లి ను ండి వలసవెళ్లి , మలేషియాలో స్థిరపడినప్పటికి మాతృభాష తెలుగును మరవలేదన్నారు . మలేషియాలో ఇంట్లో తెలుగు మాట్లాడుకుంటామని, బయటికి వెళితే తమిళభాష, పనిచేసే చోట మళయా భాష , ఇలా తాము 3 భాషలు మాట్లడవలసివస్తున్నదని అన్నారు . తాము తెలుగుభాషాభివృద్ధికి చేస్తున్న కృషికి తమ దేశ ప్రభుత్వ సహకారం కూడ

వుందన్నారు . మూలాల్ని పరిరక్షించుకోగలిగితే భాషను రక్షించుకోగలమన్నారు . మలేషియాలో 4 లక్షలకు పైబడి తెలుగు మట్లాడే వారున్నారని ., తమ ప్రభుత్వం తెలుగు అకాడమికి 3 మిలియన్ల యుయస్ డాలర్ల ఆర్థిక సహాయం చేసిందన్నారు .

**అన్నా పొనెమరేవా - లండన్ :** సోవియట్ యూనియన్ విచ్ఛన్నమైన తదుపరితాను తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషికి అడ్డుకట్టపడిందన్నారని ఆమె తెలిపారు . విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ తెలుగు నేర్చుకున్నట్లు , ప్రస్తుతం లండన్‌లో స్థిరపడినట్లు అయినప్పటికి తెలుగుభాషపై అభిమానం పోలెదనిఅన్నారు .

**.సంజీవ నరసింహా అప్పడు -** మారిషస్ : సంజీవ మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం తమ పూర్వీకులు ఈ దీవికి వలసవెళ్లినప్పుడు వ్యవసాయ పనిముట్లతో పాటు తెలుగు ఆచార వ్యవహరాలు, క ట్టుబాట్లు కూడ తీసుకెళ్లారని, వాటని ఇప్పటికి ఆచరిస్తున్నట్లు తెలిపారు .ప్రపంచ భాషలందు తెలుగు లెస్స అని ఆయన అంటూ తమ ప్రాంతంలో అన్ని పాఠశాలల్లో తెలుగుభోదన జరుగుతోందని, మారిషష్ తెలుగుభాష సంఘం, సాంస్కృతిక సంఘం ల ద్వారా భాషావ్యాప్తికి కృషి చేస్తున్నామన్నారు . ప్రసార కేంద్రంలో వ్యాఖ్యాతగా పనిచేస్తూ భాషాభి వృద్ధికి తాను కృషిచేస్తున్నట్లు తెలిపారు . ప్రసారకేంద్రం ద్వారా తక్కువ పాఠలు, ఎక్కువ మాటలు (తెలుగు) వుండే విధంగా కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నామని దీనివల్ల విన్న వారికి, ఉచ్చారణలో తెలుగు కష్టమని అనిపించందని అభిప్రాయ పడ్డారు .మకరసంక్రాంతి మొదలు వైకుంఠ ఏకాదశి వరకు వచ్చే అన్ని పండుగలు జరుపుకుంటామని, 1991 లో 3 ప్రపంచ తెలుగు మహాసభలు, తమ దేశంలో జరిగాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు .

**డా .డేనియల్ నేజర్స్ - ఫ్రాన్స్** : ప్యారిస్ కు చెందిన డేనియల్ నేజర్స్ మాట్లాడుతూ పైకి ఏభాష మాట్లాడినా మనసులోనిభావాలు , ఆలోచనలు, మాతృభాషలో వుంటాయని గుర్తుంచుకోవాలని అన్నారు తెలుగుభాషతో తనకి 30 సంవత్సరాలు క్రితమే పరిచయం కలిగిందని, ప్రతి భాషకు సంస్కృతి, సాహిత్యంముఖ్యమన్నారు .

తురిమెళ్ల మాధవ్ - లండన్ ః తమిళులతో పోలిస్తే తెలుగువారికి భాషాభిమానం తక్కువని, అందువల్ల తెలుగువాణి పేరుమీద రేడియో ఏర్పాటుచేసి తెలుగులో కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు . 2012 లో జరిగిన ఒలింపిక్స్ లో ఒక తరానికి స్ఫూర్తినివ్వు అన్న నినాదాన్ని ప్రదర్శించామని తెలిపారు .

**కోట మల్లేష్ - లండన్ ః** తెలుగు అసోషియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ట్రస్టీగా వ్యవహరిస్తున్న మల్లేష్ మాట్లాడుతూ పాఠశాలలు, సాంస్కృతిక కేంద్రాలు నెలకొల్పి తెలుగును కళలను నేర్పిస్తున్నట్లు తెలిపారు . సి పి బ్రౌన్ సమాధిని దత్తతతీసుకొని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు .

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

శ్రీనివాసకుమార్,  సహాయ పౌర సంబంధాల అధికారి, వరంగల్,

తిరుపతి , డిశంబరు 27. డిశంబరు 27 నుండి 29 వరకు తిరుపతిలో జరుగుచున్న నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకొని మొదటి రోజు న ఏర్పాటుచేసిన చర్చా వేదికల్లో భాగంగా ఆచార్య యస్ యస్ రామచంద్రమూర్తి అధ్యక్షతన డా .యన్ శోభన్ బాబు సమన్వయంతో సభ జరిగింది . సభలో చరిత్ర, లలితకళలు, మానవీయశాస్త్రలపై వక్తలు ప్రసంగించారు . డా.ఎ శ్రీనివాసులు ,ఒంగోలు, విజయనగర వైభవంలో గండికోట విశిష్టను గురించి ప్రసంగిస్తూ ఇది గండికోట చరిత్ర అని ఎంతో ప్రశంస్తం పొందిందని, దీనిపై ఎన్నో కావ్యాలు, వ్యాసాలు, పుస్తకాలు, వెలువడ్డాయని, విజయనగరుల కాలంలో గండికోట పరిపాలనా కేంద్రంగా విరాసిల్లిన్నదని ఇందులో కాకతీయ కాలం నుండి విజయనగరుల కాలం వరకు 17 శాసనాలు రూపొందించబడ్డాయని , 12 దేవాలయాలు నిర్మాణం అయ్యాయని అన్నారు . అచార్య కిరణ్ కాంత్ చౌదరి తిరుపతి ప్రసంగిస్తూ ఆంద్రదేశం చిత్రలేఖన వికాసంపై విశదీకరించారు . పూర్వకాలం ను ండి చిత్రలేఖనం, మనిషి కళానైపుణ్యం తెలియచెప్పే మార్గముగావుందని, ఆంధ్రదేశంలో కళ్యాణ చాళ్యుకుల కాలంలో చిత్రలెఖనం బాగా ప్రాచుర్యం పొందినదని తెలిపారు .ఆచార్య పి బాస్కరరెడ్డి, తిరుపతి సింహాచల ి ఆలయ చరిత్ర, సంస్కృతి గురించి ప్రసంగిస్తూ హైందవ సంస్కృతి ,ధార్మికతకు దేవాలయాలు ఆలయాలని , దేవాలయాల నిర్మాణం సప్తసంతానంలో ఒకటి భావించి ఆ కాలంలో ఎక్కువగా దేవాలయాల నిర్మాణాన్ని గావించారని , దేవాలయాల చరిత్ర అధ్యనయం, భారతదేశ చరిత్రకు వెన్నెముకని అన్నారు . ఆచార్య వి శకుంతల తిరుపతి ఆంధ్రదేశ నాణెల చరిత్ర గురించి ప్రసంగిస్తూ పురావస్తు త్రవ్వకాల్లో అనాటి కాల ం మట్టి, రాగి, తగరం, వెండి, మొదలగు లోహలతో తయారైన నాణెలు బయటపడ్డాయని వీటితో చరిత్ర అవలోకన అవుతుంది అన్నారు . తెలుగులో కావ్య వతారికలు - చారిత్రకాంశాలు గురించి డా .యం ప్రభాకరరావు తిరుపతి ప్రసంగిస్తూ ఎన్నో కావ్యాలు వున్నాయని అన్నింటికి అవతారికలు వుంటాయని అన్నారు . దేశ చరిత్రకు వాగ్మయ చరిత్రకు అవినావభావ సంబందం వుందని, పరస్పరం ఒకదానితో మరోకదాని చరిత్ర తెలుసకోవచ్చననారు . చారిత్రక నేపథ్యంలో తిరుమల గురించి డా . ఏ ఆర్ రామచంద్రారెడ్డి , తిరుపతి విశదీకరించారు . కడప జిల్లాలలోని ప్రధాన దేవాలయాల చరిత్ర సంస్కృతిక అధ్యయనాలపై డా . సురేంద్రరెడ్డి, వివరించారు. ప్రకాశం జిల్లాలోని దేవాలయాల గురించి డా .జే ఎస్ బి రాణి ప్రసంగిస్తూ జిల్లాలోని శైవ , వైష్ణవ దేవాలయాలు పుట్టుక, చరిత్రలను ఆమె కూలంకశకశగా వివరించారు . ఆంధ్రప్రదేశ్ శాసన విశేషాల గురించి సభాధ్యక్షులు ఆచార్య యస్ యస్ రామచంద్రమూర్తి విపులీకరించారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పై వక్తలు ప్రసంగాలన్ని ప్రచురణల రూపంలో వెలువడుతాయని అన్నారు.

యం ఏ గౌస్, సహాయ పౌర సంబంధాలఅధికారి, మంథని, కరీంనగర్ జిల్లా .

తిరుపతి , డిశంబరు 27. తెలుగుజాతి సాహిత్యం, సాంస్కృతిక జీవనం, వైభవం, ఆధ్యాత్మిక సామాజిక ధృకృథాలపై ,దేశభక్తి, తదితరాలపై 4వ ప్రపంచ తెలుగు మహా సభల ప్రధానవేదిక వద్ద ఏర్పాటు చేసిన తరతరాల తెలుగు జాతి ప్రదర్శనశాలల ఎన్నో విశేషాలతో ప్రజలను ఆకర్షిస్తూ , వారిలో కళల పట్ల అభిమానాన్ని పెంచేలా వుండటం విశేషం . పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు 1975 లో జరిగిన మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రముఖ చిత్రకారులు వేసిన తైలవర్ణ నమూనా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు .ి

ఆనాటి చిత్రకారుల, చిత్రాల పేర్లు ః డి .రామబ్రహ్మం వేసిన కలిసార్వభౌముడు శ్రీనాథుని సన్మాన చిత్రం కవిసార్వభౌమత్వాన్ని తెలుపుతోంది . నరేంద్రరాయ్ వేసిన భక్తపోతన పి ఎస్ చంద్రశేఖర్ - ఎఱ్ణాప్రగడ , వాసుదేవ్ కపుతాతచే పంచవటి,శీలావీర్రాజుచే శ్రీపతి పండితుడు చిత్రాలు సాంస్కృతిక ,సాహిత్యాలను తెలియజేస్తున్నాయి . ఏ రహీం వేసిన స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ తుపాకులకు గుండెను ఎదురొడ్డి నిలిచిన ఆంధ్రకేసరి టంగటూరి ప్రకాశం పంతులు చిత్రం, పి ఆర్ రాజు వేసిన (1879-1923) కాలం నాటి అల్లూరి సీతారామరాజు, సి ఎస్ ఎన్ పట్నాయక్ వేసిన మహాత్మాగాంధీ , పింగళి వెంకయ్య, ఏ ఆర్ క్రిష్ణచే రాణిరుద్రమదేవి చిత్రాలు దేశభక్తిని పెంపొందించేలా వున్నాయి . గోలి శివరాం వేసిన కూచిపూడి నృత్యరీతులను ప్రవేశపెట్టిన సిద్దేంద్రయోగి, కె .రాజయ్య వేసిన మోదకైస్తాడేయు, కె విఠల్ రావుచే కలంకారి తివాచీల చిత్రాలు, సాంస్కృతిక , సామాజిక జీవన చిత్రాన్ని ప్రదర్శిస్తున్నాయి . చరణ్ సింగ్ గిల్ చే రామదాసు జైలులో గడిపిన విధానాన్ని ఎం ఈ శ్వరయ్య వారి మొల్ల, మధుసూదనరావు వారి దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య, ఏ పైడిరాజుచే మల్లమ దేవి చిత్రాలు చిత్ర కళా ప్రతిభను చాటుతున్నాయి . జి కె .రెడ్డయ్య చే కాకతీయ ప్రతాపరుద్రదేవచ క్రవర్తి కొలువు, ఎం ఎస్ మూర్తిచే తెలుగుభాషకు రాజాదరణను కల్పించిన గుణగ విజయాదిత్యుడుచిత్ర ం , వై హనుమాన్ సూరిచే విజయనగర స్రామాజ్య స్థాపనకు ,హరిహర బుక్కరాయలకు దీక్షనిస్తున్న చిత్రం, ఎం జయంత్ చే 1930 లో జోగిపేటలో జరిగిన ప్రథమ ఆంధ్రమహాసభ, కే శేషగిరిరావుచే పల్నాటి యుద్దానికి కారకులైన నాగమ్మ చిత్రం , బిఎ రెడ్డిచే గొల్కోండ నవాబు అబుల్ హసన్ తానాషా చిత్రం, అనాటి రాజుల రాజనీతిజ్ఞతలను, వైభవాలను ప్రదర్శిస్తున్నాయి .

తెలుగు జాతి ఘన ప్రాభవాన్ని, సాంస్కృతిక, సాహిత్య, సామాజిక ధృక్పథాలను ఈ ప్రదర్శనశాల ప్రతిబింబస్తోంది.

.సి హెచ్ పురుషోత్తం, సహాయ పౌరసంబంధాల అదికారి, చిత్తూరు.

తిరుపతి, డిశంబరు 27

ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన వేదికపై ప్రముఖ సినీనటి, నాట్యకళాకారిణి మంజుభార్గవి గురువారం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహుతులను అలరించింది. భామాకలాపం ఇతివృత్తంగా నాట్యప్రదర్శన చేసిన మంజుభార్గవి తన హావభావాలతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు . భామనే సత్యభామనే . .. . అ ంటూ తెలుగువారి నాట్య రీతి కూచిపూడికి వన్నెతెచ్చేరీతిలో ప్రదర్శించారు . ఈ సందర్భంగా మంజూ భార్గవి ని శాసనసభ స్పీకర్ నాదెండ్ల మనోహర్ వట్టి వసంత్ కుమార్ , టి జి వెంకటేష్, తదితరులు సన్మానించారు.

విశిష్ట వ్యక్తులకు సత్కారం ః వివిధరంగాలలో విశిష్ట సేవలందించిన పలువురు తెలుగు ప్రముఖులను తెలుగు మహాసభలలో భాగంగా ప్రధాన వేదికపై గురువారం సత్కరించారు . పాత్రికేయులు గుడిపూడి శ్రీహరి, సినీనటుడు మాడా వెంకటేశ్వరరావు, గాయని రావు బాలసరస్వతి, పౌర సంబంధాల నిపుణులు సి వి నరసింహారెడ్డి, తదితరులను ఘనంగా సత్కరించారు . కరీంనగర్ ిజిల్లా బేగంపేటకు చెందిన వెంకన్నగౌడ్ బృందం ప్రదర్శించిన ఒగ్గు కథ ఆకట్టుకుంది. దీపపు కుందెలను తలపై దరించి వారు ప్రదర్శించిన నృత్యానికి ప్రేక్షకుల నుండి మంచిస్పందన వ్యక్తం అయింది .

దున్నా రమేష్, డివిజనల్ పిఆర్ఓ, పార్వతీపురం .

## నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు ఆహుతులను ఇట్టే ఆకట్టుకుంది .

తిరుపతి, డిశంబరు 27 : నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలతొలి రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రాంగణంలోని ప్రధాన వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి .ఇందులో భాగంగా ప్రముఖ నటి కూచిపూడి నృత్య కళాకారిణి మంజుభార్గవి చేపట్టిన భామా కలాపం నృత్యరూపకంలో భాగంగా భామానే . . . సత్యభామనే అనే పాటకు నృత్యం చేశారు .అలాగే కరీంనగర్ జిల్లాకు చెందిన కొండవెంకన్న గౌడ్ కళాకారుల బృందం వారు 101 దీపాల ప్రదర్శనా కార్యక్రమం నిర్వహించారు .అలాగే హైదరాబాదుకు చెందిన నిశ్చల్ నారాయణమ్ అనే యువకుడు గణితంలో అవధానకార్యక్రమాన్ని నిర్వహించారు . అనంతరం న్యూఢిల్లీకి చెందిన డా . స్వప్నసుందరి బృంద మహిళలు విలాసిని నాట్యం నిర్వహించారు. డా . చేతవోలు రామబ్రహ్మం బృందంచే సాహితీ రూపకం త్రిభువన విజయం అనే కార్యక్రమం ఆహుతులను ఇట్టే ఆకట్టుకుంది .

ఈ సాహిత్య రూపకమైన త్రిభువన విజయ కార్యక్రమంలో

- ఇంద్రుడుగా ఆచార్య చేతవోలు రామబ్రహ్మం , దాశరథిగా డా . తిరుమల శ్రీనివాసచార్య,
- నన్నయ్యగా డా . మైలవరపు శ్రీనివాసరావు ఎఱ్ఱన్న గా డా .వడ్లూరి ఆంజనేయ రాజు
- పాల్కురి సోమనాథుడిగా ఆచార్య ముదిగొండ శివప్రసాద్
- శ్రీనాథుడుగా డా అక్కిరాజు సుందర రామక్రిష్ణ, కవియిత్రి మొల్లగా డా తమళ్లపల్లి వాణి కుమారి
- తెనాలి రామకృష్ణగా మావుడూరుసూర్యనారాయణమూర్తి, దూర్జటిగా హరినాథ్
- కాలోజీగా దత్తాత్రేయ శర్మ, శ్రీ శ్రీ గా సుధామ, పెద్దన గా రామకృష్ణారావు,
- శ్రీకృష్ణదేవరావయలుగా పాయసం రంగారెడ్డి, తిక్కన్నగా మొవ్వ వృషాద్రిపతి
- పోతనగా డా . జంధ్యాల మహతి శంకర్ , విశ్వనాథుడుగా శ్రీమన్నారాయణ,
- జాశ్వ డా పొద్దుటూరి ఎల్లారెడ్డి, భట్టుమూర్తి డా .జాగర్లపూడి శ్యాంసుందర శాస్త్రి
- పుట్టపర్తి నారాయణ చార్యులుగా అమలాపురం కన్నారావులు , తమ కవితా ప్రభావాన్ని ఆహుతులను అకట్టుకునేవిధంగా పద్యాల రూపంలో ఆలపించారు.

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

యం ం .సుబ్బరామయ్య, డివిజనల్ పిఆర్ఓ, జమ్మలమడుగు,

తిరుపతిః, డిశంబరు 27 ః ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకొని గురువారం శ్రీ వెంకటేశ్వరప్రాంగణంలో సమాచార పౌర సంబంధాలశాఖ, ఏర్పాటుచేసిన ఫోటోఎగ్జిబిషన్ ప్రజలను ఆకర్షిస్తూ, చూపు మరలేలా ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది . ఈ ప్రదర్శనశాలలో మహిళ అభివృద్ధికోసం వడ్డీలేని రుణాలు, రైతుల సంక్షేమం, చేనేతలకు ఆపన్న హస్తం, ఇందిరమ్మబాట, సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ గృహాలు, ఇందిర జలప్రభ, యస్ సి , యస్ టి,బిసి, మైనార్టీ వర్గాల ప్రజలకు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం తెలియజేసే విధంగా ఫోటోలను ఏర్పాటుచేశారు . వివిధ సంక్షేమ పథకాల అమలు కు తదితర ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలపై ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటుచేశారు .ఈ ఛాయాచిత్రప్రదర్శన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది . ఛాయాచిత్రప్రదర్శన తిలకించిన రాష్ట్ర సమాచార కమీషనరు ఆర్ వి చంద్రవదన్, జోన్ 4 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సి హెచ్ జాన్సన్ సంయుక్తంగా సందర్శించి, తమ సంతోషాన్ని వ్యక్త పరస్తూ నిర్వహకులను అభినందించారు...

(ప్రపంచ తెలుగు మహాసభలు, మాధ్యమ కేంద్రం నుండి విడుదల చేయడమైనది.)

సాయిబాబా, సహాయ పౌర సంబంధాల అధికారి, కడప